# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

35 - మట్టలాది వారము

(PALM SUNDAY)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**

35 - మట్టలాది వారము

(PALM SUNDAY)



## *35 - మట్టలాది వారము* (PALM SUNDAY)

*యోహాను 12:12-19*

యేసు యెరూషలేములోని ప్రజలయొద్దకు రాజుగా వచ్చిన ఆదినము ఎంతో సంతోషకరమైన పర్వదినము. యేసు ఈ లోకపు రాజుకాదుగాని ఆయన ఆత్మీయమైన రాజు. ఆయన మహా గొప్పరాజు ఎందుకనగా మనందరి పాపములనుండి రక్షించుటకు పరలోకము నుండి దేవుని కుమారుడుగా దిగివచ్చినాడు. ప్రజలు ఆయనను గౌరవించి, ఆయన వచ్చుటకై తమ తమ వస్త్రములను ఆ దారియందు పరిచిరి. కొంతమంది ఖర్జూరపు కొమ్మలను నరికి అక్కడ పరిచి, ఆయన వచ్చుటకు మార్గము ఏర్పాటు చేసిరి. తమకు సహాయము చేయుటకు మరియు తమను రక్షించుటకు యేసు వచ్చినందులకు ప్రజలంతా దేవునికి పెద్దగా కేకలు వేసి కృతజ్ఞతలు తెల్పిరి. అయితే యేసు త్వరలోనే చంపబడబోవుచున్నాడని వారు ఎరుగలేదు. శిలువయందు మరణించుట ద్వారా యేసు మన రక్షణకొరకు రాజుగా మార్చబడెను. (మన పాపములనుండి రక్షించి మరియు నిత్యజీవమును ఇచ్చు రాజు)

ప్రార్థన

ప్రియ యేసూ! మీరు మాకు రాజుగా ఉన్నందులకు మీకు కృతజ్ఞతలు. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

జెకర్యా 9:9 "నీ రాజు నీతిపరుడును రక్షణగలవాడును దీనుడునై, గాడిదను గాడిద పిల్లను ఎక్కి నీయొద్దకు వచ్చుచున్నాడు."

# బైబిల్ లోని జీవులు

## గాడిద



గాడిద చాలా మంచి గుణము కలిగిన జంతువు. అది ఆకారములో చిన్నగా ఉన్ననూ చాలా బలమైన గిట్టలు కలిగి చురుకుగా ఉండును. పెద్ద పెద్ద జంతువు పోలేని ప్రాంతములకు వస్తువులను తీసుకొని వెళ్ళుటకు ప్రజలు ఈ గాడిదలను ఎక్కువగా ఉపయోగించుదురు.

యేసు యెరూషలేములోనికి ప్రవేశించినప్పుడు ఆయన గాడిదమీద వచ్చెను. యేసు ఎంతో పేదవాడు మరియు విధేయత కలిగినవాడు కనుక ఒక గొప్ప గుర్రముపై కాని లేదా గొప్ప ఒంటెపై గాని అయన ఎక్కి రాకుండా తన ప్రయాణముకొరకు విధేయత గలిగిన గాడిదను అయన ఎన్నుకున్నాడు.



యోహాను 12:12,13

## మెస్సీయ యెరూషలేములో ప్రవేశించటం

*(మత్తయి 21:1-11; మార్కు 11:1-11; లూకా 19:28-40)*

12మరుసటి రోజు పండుగ కోసం వచ్చిన గుంపు
ఒకటి యేసు యెరూషలేంలోకి వస్తున్నాడని విన్నది.
13వాళ్ళు ఖర్జూరపు మట్టల్ని పట్టుకొని,

"హోసన్నా!* ప్రభువు పేరిట వచ్చిన
ఇశ్రాయేలు రాజు ధన్యుడు!"
*కీర్తన 118:25-26*



Translated by CLCI Bible College - Nidubrolu